



# లీడ్ ఇండియా 2020 ఫౌండేషన్

కమాండ్ సెంటర్
ఒయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్,
రాయదర్గ, హైదరాబాద్ -500008, ఆంధ్రప్రదేశ్. హెల్ప్‌లైన్ : 9247444521
ఇ-మెయిల్ :info@leadinda 2020.org వెబ్‌సైట్ : www.leadindia2020.org

# లీడ్ ఇండియా 2020

(అభివృద్ధికై 2వ జాతీయ ఉద్యమం)

"మీ అభివృద్ధే దేశాభివృద్ధి"



# స్ఫూర్తి గీతాలు



రచన
లీడ్ ఇండియా 2020 సిద్ధాంతకర్త
ప్రొ॥ ఎన్.బి. సుదర్శన్ ఆచార్య
స్ఫూర్తి ప్రభోదనలతో...
లీడ్ ఇండియా యువకళాకారులు

**అభివృద్ధి భారత్‌కై డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి ప్రతిజ్ఞను జోడించిన**

**ప్రతిజ్ఞ**

భారతదేశం నా మాతృ భూమి, భారతీయులందరూ నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమించుచున్నాను. సుసంపన్నమైన, బహు విధమైన

నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.

దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందరిని గౌరవిస్తాను.

ప్రతివారితోను మర్యాదగా నడుచుకుంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

నేను సత్యంగా, ధర్మబద్ధుడనై, నీతి, నిజాయితీలతో

ఆధ్యాత్మిక జ్ఞానముతో జీవిస్తాను.

నేను అభివృద్ధి చెందుతూ, నా కుటుంబమును, నా పాఠశాలను, నా గ్రామాన్ని,

నా దేశాన్ని 2020 నాటికి అగ్రగామి దేశంగా చేస్తాను.

లీడ్ ఇండియా

లీడ్ ఇండియా

లీడ్ ఇండియా



లీడ్ ఇండియా క్యాంపులో శిక్షితులకు స్ఫూర్తినిస్తూ ఉత్తేజాన్ని నింపే

# పాటల పల్లవులు

## జీవితం సుఖః దుః ఖాల వలయం

సుఖంలో పుట్టి సుఖంలోనె పెరిగి సుఖంగా మరణంచె వారెవరే ?

దుః ఖంలో పుట్టి దుఃఖంలోనె పెరిగి దుః ఖంలో పయనించె వారెవరే ?

సుఖము కొంచెం దుఃఖము కొంచెం కలిసి ఉన్నదే జీవితం ?

నిప్పులో కాలి నీరైతేనే మెరుగుపడునే స్వర్ణం !

ఓటమి కూడా గెలుపే కదా ! జీవనసారం ఇదియేగా !

## మనిషి గుణాలు

దైవత్వం : తేరాహీ తేరా, మేరాభితేరా ॥2॥

నీది నీదే, నాది నీదే ॥2॥

మానవత్వం : తేరాహీతేరా, మేరాభీమేరా ॥2॥

నీది నీదే, నాది నాదే ॥2॥

రాక్షసత్వం : మేరాభీమేరా, తేరాభీ మేరా ॥2॥

నాది నాదే, నీది నాదే ॥2॥

## హోజా ఓ తయ్యార్

హోజా ఓ తయ్యార్ సాథియో

హోజా ఓ తయ్యార్ ॥2॥

అర్పిత్‌కర్‌లో తన్ మన్ ధన్

మాంగ్‌రహి భలి థాన్‌వతన్ ॥2॥

అగర్ దేశ్‌కే కామ్‌న ఆయే ॥2॥

తోజీవన్ బేకార్

తోజీవన్ బేకార్ సాథియో

తోజీవన్ బేకార్ ॥ఓజా ఓ తయార్ సాథియో॥

## చల్లనైనదమ్మా మాబడి.. ఇది బడికాదమ్మా అమ్మ ఒడి...

*రచన : జంగం శ్రీనివాస్*

**పల్లవి :**
చల్లనైనదమ్మా మాబడి
ఇది బడికాదమ్మా అమ్మ ఒడి
చదువుల పువ్వులు పూసే ఇది నవ్వుల పూదోట
కమ్మని వెన్నెల కాసే మల్లెల విరిబాటా
లాల లలలల..... ॥3॥
లల్ల్ లల్ల్‌లాల...........(లాల)
॥చల్లనైనదమ్మా॥

**చరణం :**
గోరుముద్దలాంటి కథలెన్నో మేము వింటాము
మెదడుకు మేతను పెట్టి పాటాలను నేను చదివాం
గురువులు మలిచిన శిల్పాలు ఈనాడు నిలిచాము
దిశలకు వెలుగులు పంచే దీపాలమైనాము
లాల లలలల..... ॥3॥
లల్ల్ లల్ల్‌లాల...........(లాల)
॥చల్లనైనదమ్మా॥

**చరణం :**
కోకిలమ్మకంటే బలే కమ్మని పాటలు నేర్చే
లేడి కూన కంటే చల్ చెంగున ఆటలుఆడి
భారత ఖ్యాతిని పెంచే త్యాగయ్యలమౌతాము
భారతమాతను గాచే వీరజవానులౌతాము
లాల లలలల..... ॥3॥
లల్ల్ లల్ల్‌లాల...........(లాల)
॥చల్లనైనదమ్మా॥


**చరణం :**
వ్యక్తిగా ముందుమారి ఒక శక్తిగా మేము ఎదిగి
ప్రతివ్యక్తికి స్ఫూర్తినిచ్చి మన దేశప్రగతిని పెంచి
లీడ్ ఇండియా ఉద్యమాన నాయకులౌతాము
అగ్రగామి భారత నిర్మాణం సాధించేస్తాము
లాల లలలల..... ॥3॥
లల్ల్ లల్ల్‌లాల...........(లాల) ॥చల్లనైనదమ్మా॥




# లీడ్ ఇండియా 2020

## (అభివృద్ధికై 2వ జాతీయ ఉద్యమం)

"మీ అభివృద్ధే దేశాభివృద్ధి"



# స్ఫూర్తి గీతాలు



రచన
లీడ్ ఇండియా 2020 సిద్ధాంతకర్త
ప్రొ॥ఎన్.బి. సుదర్శన్ ఆచార్య
స్ఫూర్తి ప్రభోదనలతో...
లీడ్ ఇండియా యువకళాకారులు

# లీడ్ ఇండియా 2020

**అబివృద్ధి కై 2వ జాతీయ ఉద్యమం**

**స్ఫూర్తి గీతాలు**


| | | |
|---|---|---|
| *రచన* | ః | *లీడ్ ఇండియా 2020 యువకళాకారులు* |
| *ప్రచురణ* | ః | *ఫిబ్రవరి -2010* |
| *ప్రతులు* | ః | *2000* |
| *వెల రూ॥* | ః | *10/-* |
| *ముఖచిత్రం* | ః | *దేశానికి సంఘటిత శక్తిని నింపే కాగడ* |
| *ముద్రణ* | ః | *ప్రథమ* |
| *హక్కులు* | ః | *లీడ్ ఇండియా 2020 ఫౌండేషన్* |


**<u>ప్రతులకు</u>**


**లీడ్ ఇండియా 2020 ఫౌండేషన్**

కమాండ్ సెంటర్

ఒయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్,

రాయదర్గ, హైదరాబాద్ – 500 008, ఆంధ్ర ప్రదేశ్. హెల్ప్‌లైన్ : 9247444521

ఇ–మెయిల్ :info@leadindia2020.org :: వెబ్‌సైట్ : www.leadindia2020.org


## చిరునవ్వులు చెరగనివ్వకూ...

*రచన : తోటపల్లి భాస్కర్*

**పల్లవి :**

చిరు నవ్వులు చెరగ నివ్వకూ!
చిరకాలం వీడ నివ్వకూ
చిరంజీవిగా నీవు కలకాలం
జీవించుటకూ!

**చరణం :**

ఆనందం యద కందించే
అమృత జల్లే చిరునవ్వు
ఆరాదన యదలోతుల్లో
కలిగించేది చిరునవ్వు
హృదయాంత రంగాలల్లో
పులకరింత కలిగించేది
రాగద్వేషాలను
మనసుకు దూరం చేసేది

**॥చిరునవ్వు ॥2॥**

**చరణం :**

భాదలకు విరుగుడు మందై
పని చేస్తుంది చిరునవ్వు
సాధనలో ఆత్మ బందువై
నడిపించేది చిరునవ్వు
అలసి సొలసి పోయిన వేళ
కలసి నిన్ను కదిలిస్తాయి.
మనసులోని మాలిన్యాన్ని
కడిగి నిన్ను మారుస్తాయి **॥చిరునవ్వు ॥**

## ఎగరాలి ఎగరాలి ఎగరాలి జెండా...

*రచన : శ్రీ.ఎన్. ఈశ్వర్*
*తెలుగు ఉపాధ్యాయులు*
*(ఒయాసిస్ స్కూల్ ఎక్సెలెన్స్)*

**పల్లవి:**
ఎగరాలి ఎగరాలి ఎగరాలి జెండా
ఉవ్వెత్తునెగరాలి మన జాతి జెండా
మూడురంగుల జెండా ముచ్చటయినదిజెండా ॥2॥
నీలి చక్రము నడుమ నింగికెగిరేజెండా
పింగళి వెంకయ్య మానసపుత్రికంటా ॥2॥
తెల్లదొరలను తరిమి కొట్టినది జెండా ॥ఎగరాలి॥

**చరణం :**
స్వాతంత్ర్య ఉద్యమం – సాగేటి వేళలో
అండగా నిలచింది మువ్వన్నె జెండా ॥2॥
వందేమాతరమంటూ జెండాను చేబూని... ॥2॥
తరిమి కొట్టిరి తెల్లదొరలను మనవారు ॥ఎగరాలి॥

**చరణం :**
కులము మతమును వీడి – భేధ భావమునొదిలి
భారతీయులందరిలో –దేశభక్తిని నింపి ॥2॥
స్వాతంత్ర్య పోరుకు సలిపింది జెండా .... ॥2॥
తరతరాలకు గురుతుగా నిలిచే మన జెండా ॥ఎగరాలి॥

**చరణం :**
ఆనాటి ఉద్యమం స్వాతంత్ర్య ఉద్యమం
ఈ నాటి ఉద్యమం లీడ్ ఇండియోద్యమం
లీడ్ ఇండియా అంటూ కదిలింది యువతా...
మన దేశ భవితను గగనాన జూప ॥ఎగరాలి॥



## ముందు మాట

# పాటల పూదోట

దేశంలో మార్పులు రావలంటే మనుషులలో మార్పులు రావాలి. మనుషులలో మార్పు రావాలంటే మనసులో మార్పు రావాలి మనసులో మార్పురావాలంటే, మనిషిని ఆకర్షించే, ఆసక్తి కల్గించే మాటలు, పాటలు, సంఘటనలు, చర్యలు ఇత్యాది జరగాలి.


అన్నిటికంటే అతి సులభముగా అందరిని సహజముగా ఆకట్టుకునేవి పాటలు. పామరజనాలు కూడా ఈ పాటలలో పండితులవుతుంటారు. మంచిగా మారుతుంటారు. పదిమందిని మార్చుటకు ఉద్యమిస్తుంటారు.

ఈ చిన్ని పుస్తకము ద్వారా నేటి చిన్నారులందరిని రేపటి గొప్పవారుగా మార్చుటయే లీడ్ ఇండియా ఉద్యమ ఉద్దేశం. లీడ్ ఇండియా చిన్నన్నయ్యలు, పెద్దన్నయ్యలు, తోటపల్లి భాస్కర్, మీనేష్, ఓంకార్, నరేష్, గంగరాజు, ఈశ్వర్ ఇలా ఎంతో మంది వారిలో దాగిన సృజనాత్మకత వెల్లివెరియగా మంచి – మంచి పాటలు రాశారు. ***"మీ అభివృద్ధే దేశాభివృద్ధి"*** శిక్షణా అంశములన్నీ పాటల ద్వారా అర్థం చేయించారు. విద్యార్థులు విషయ విజ్ఞానము విశ్లేషించుకొనుటకు, ఉపాధ్యాయులు ఉద్యమనాయకులై దేశాన్ని నిర్మించుటకు, తల్లి దండ్రులు ఆట పాటలతో పిల్లలను అభివృద్ధి చేయుటకు ఈ పాటలు ఉపయోగపడుచున్నవి. ఇంకా ఈ పాటల పరంపర కొనసాగుటకు "లీడ్ ఇండియా 2020 యువతరంగం మాస పత్రిక లో కూడ ప్రచురించబడును.

గత కొంతకాలం క్రితమే లీడ్ ఇండియా 2020 **"ఆప్ బఢో దేశ్‌కో బఢావో"** 5 రోజుల శిక్షణ పొందిన తరువాత వారు పొందిన స్ఫూర్తిని, వారి భావాలను పాటలుగా రాసిన **చేంజ్ ఏజెంట్స్** మరియు ఉపాధ్యాయులు వ్రాసిన పాటలను కూడా మచ్చుకు కొన్ని ప్రచురించాం! మూడవ స్థాయిలో లీడ్ ఇండియా చేంజ్ ఏజెంట్స్ గా పిలువబడే **బాల కళాకారుల** కలం నుండి జాలువారే సుమధుర స్ఫూర్తి గీతాలను 2వ ముద్రణలో అందిస్తాము.

రండి ! దేశాభివృద్ధికై జరుగుతున్న ఈ 2వ జాతీయ ఉద్యమంలో మీరు కూడా భాగస్వాములుకండి ! కవులుగా కళాకారులుగా మారి మీ ప్రతిభను ప్రపంచానికి చాటే సంకల్పంతో ముందుకు సాగండి ! మీ సంకల్పానికి లీడ్ ఇండియా ఉద్యమం మార్గనిర్దేశనం చేస్తుందని సహృదయంతో తెలియజేస్తూ...

**యువత అభివృద్ధి ద్వారా దేశాభివృద్ధిని ఆకాంక్షిస్తూ...**
సదా...
భారత మాతా సేవకై పరితపించే
మీ
**సుదర్శన్ ఆచార్య** (లీడ్ ఇండియా సిద్ధాంతకర్త.)



# జాతికి కలాం పిలుపు
# రండి! చరిత్ర సృష్టించండి!



| దృక్పథం | స్వతంత్ర భారతదేశం | అభివృద్ధి చెందిన భారతదేశం |
|---|---|---|
| సమస్యలు | దేశ స్వాతంత్ర్యానికి ఉద్యమం, అస్పృశ్యత, అవమానాలు, పక్షపాతాలు. | జాతీయలక్ష్యం ఏర్పాటు చేయడం. అభివృద్ధికి ఉద్యమం, అవినీతి, దారిద్ర్యం, నిరక్షరాస్యత నిర్మూలన. |
| వనరులు | 35 కోట్ల యువత | 70 కోట్ల యువత |
| ప్రధాన మార్గములు | స్వదేశీ ఉద్యమం, సత్యాగ్రహం, అహింస మార్గంలో పోరాటం. | శాస్త్రీయ జిజ్ఞాస, మానవవిలువలను పెంపొందించడం. దేశభక్తితో కూడిన నాయకత్వం ఏర్పాటు చేయడం. |
| లక్ష్యం | స్వాతంత్ర్య సంపాదనకు విజయమో, వీర స్వర్గమో సిద్ధాంతముగా పోరాడుట. | "ఆవ్ బఢో దేశ్‌కో బఢావో" సిద్ధాంతం ద్వారా భారదేశాన్ని ప్రపంచ అగ్రగామి దేశం గా రూపొందించడం. |

హిందువులమైనా, ముస్లిములమైనా, క్రైస్తవులమైనా, మరెవరమైనా మనమంతా మనుషులమే, మనమందరం భారతీయులమే. భారతదేశాన్ని అగ్రగామి చేయుటయే మన ప్రథమ కర్తవ్యం.

"వందేమాతరం" "జైహింద్" నినాదముల లాగా ఒకరికి ఒకరు కలిసినపుడు, సభలు, సమావేశాలు నిర్వహించినపుడు, లేఖలు వ్రాసి నపుడు / ప్రచురణలు ముద్రించినపుడు

"లీడ్ ఇండియా"
"ఆవ్ బఢో దేశ్ కో బఢావో"
నినాదాలిద్దాం !
ఎక్కడివాళ్ళం అక్కడ నాయకులమై ఆదర్శంగా నడుద్దాం !
యువతలో దేశభక్తితో కూడిన నాయకత్వం పెంచుదాం!
2020 నాటికి దేశాన్ని ప్రపంచ అగ్రగామి చేద్దాం!
భారతమాత ఋణం తీర్చుకుందాం!

**Lead Youth to Lead India to Lead the World by 2020**

## కదులుతోంది కదులుతోంది...

*రచన : సి. హెచ్. రాజు 9వ తరగతి,*
*దేవనార్ అంధుల పాఠశాల*

**పల్లవి:** కదులుతోంది కదులుతోంది లీడ్ ఇండియా ఉద్యమం
భరతాజాతి మార్పుకు ఇదియే మా స్వాగతం ॥2॥

**చరణం:** భరతమాత గర్వపడే మార్పును తెచ్చేందుకు
అనునిత్యం కదులుతోంది లీడ్ ఇండియా ముందుకు ॥2॥
యువత మార్పే దేశ మార్పు అని
చాటి చెప్పిన కలాం నీకు మా వందనం
అందుకో మా సలాం... ॥కదులుతోంది॥

**చరణం:** యువతరానిదే రాజ్యం యువతరానిదే వజయం
మారాలి యువతరం రావాలి నవతరం
యువత అంత కదిలితే అసాధ్యమే లేదుగా
భయం లేక సాగుదాం మీ బాటలో ముందుకు
॥కదులుతోంది॥

**చరణం:** ఘన చరిత్ర కలిగినట్టి మా భారతమాత
అనుక్షణం అర్పిస్తాం వందనాలు ప్రతి పూట
నీకే మా వందనం అందుకో ప్రతి దినం
॥కదులుతోంది॥

# పిలుస్తున్నది...

*రచన : తోటపల్లి భాస్కర్*

**పల్లవి** : పిలుస్తున్నది పిలుస్తున్నది
నీకు నాకు స్వాగతమని పిలుస్తున్నది
దేశ సేవకై దీక్ష పూనమన్నది

అనుపల్లవి : లీడ్ ఇండియా ఉద్యమం మరో జాతీయోద్యమం
అగ్రగామి భారతి నిర్మాణమే మన గమ్యం
చేయి చేయి కలిపి మనం కదులుదాం రండి అనీ ॥పిలుస్తు॥

చరణం : ఎందరెందరో ప్రముఖుల యోచనతో
కలాంగారి ప్రభోదనల స్ఫూర్తితో ॥2॥
మహనీయులు ఆచార్యుని దీక్షతో....ఓ..... ॥2॥
అవతరించే లీడిండియా ఉద్యమం ప్రగతికి నవోదయం॥పిలుస్తు॥

చరణం : జన జాగృతి చేసే యువనాయకులే
మన జాతికి అవసరమని నినదిస్తూ ॥2॥
మానవత్వ విలువలు బ్రతికించుటకై....ఇ..... ॥2॥
మనలో పరమాత్మను నెలకొల్పేను ఫలితం సాధించేను॥పిలుస్తు॥

చరణం : ఆప్ బడో దేశ్‌కో బడావో అంటూ
అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ
విశ్వనేతగా భారత్ నిలుచుటకై....ఇ..... ॥2॥
అహర్నిశలు కృషి చేస్తూ కదిలేను జనాదరణ పొందేను॥పిలుస్తు॥



# విషయ సూచిక


* లీడ్ ఇండియా 2020... స్వర్ణభారతీ బాటరా... 01
* మిత్రులారా తెలుసుకోండి... ఉపాధ్యాయ వృత్తి మనది... 02
* కదిలిందోయ్ కదిలింది... రెండవ జాతీయోద్యమం... 03
* స్వర్ణభారతి పిలుస్తున్నది... చిట్టి తమ్ముడా... 04
* నాదేశం నాదేశం... విశ్వగురువు నాదేశం... 05
* వేదాలకు నిలయంగా... ఈ ఆమని... 06
* అదిగదిగో లీడ్ ఇండియా..నీవు నేను కదలాలయా.. 07
* పట్టిన పట్టు విడవకురా... పుట్టిన నేలను మరువకురా... 08
* విద్యార్థులే మీరు తమ్ముడా... విశ్వనాయకులవుతారు తమ్ముడా... 09
* ఆరోగ్యంగుండాలంటే వెన్నెలా... ఆచరించే నియమాలున్నాయి... 10
* సత్యం తెలుసుకో... దైవత్వం చేరుకో... 11
* మనసే నేస్తం కావాలి..మనిషికి తోడై వుండాలి.. 12
* చెడునడతలు నడవకు... చెడు స్నేహం చేయకు... 13
* సాధన చేయుమురా తమ్ముడ... సాధించనది లేదురా... 14
* ఓ వెలిగే వెన్నేలమ్మా... చల్లాని జాబిలమ్మా... 15
* కనిపించే దైవం అమ్మా... కనిపెంచిన సర్వము అమ్మ... 16
* అమ్మనే నీ దైవంగా... కొలిచిన నాడే మనిషివి 17
* నవమాసాలు మోసిన తల్లి ప్రేమకే నే దూరమా... 18
* యువతరమా మేలుకో..నవతరమా యేలుకో... 19
* గురు దక్షణ......ఏమిస్తే తీరునయ్యా 20
* పాడుదమా స్వేచ్ఛా గీతం..ఎగరేయుదమా జాతిపతాకం 21
* పిలుస్తున్నదీ నీకు నాకు స్వాగతమని పిలుస్తున్నది... 22
* కదులుతోంది కదులతోంది..లీడ్ ఇండియా ఉద్యమం.. 23
* ఎగరాలి ఎగరాలి ఎగరాలి జెండా...... 24
* చిరునవ్వులు చెరగ నివ్వకూ..చిరకాలం వీడ నివ్వకూ 25
* చల్లనైనదమ్మా మా బడి..ఇది బడి కాదమ్మా అమ్మ ఒడి.... 26

## వందేమాతరం ! –బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం.....
వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం
వందేమాతరం –వందేమాతరం

## జాతీయ గీతం –రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే
భారత భాగ్యవిధాతా!
పంజాబ సింధు గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగ!
వింధ్య హిమాచల యమునా గంగా!
ఉచ్ఛల జలధితరంగా!
తవశుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాగే!
గాహే తవ జయ గాథా!
జనగణ మంగళ దాయక జయహే
భారత భాగ్య విధాతా!
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే!!

## పాడుదమా స్వేచ్ఛాగీతం...

రచన : గంటేడు గౌరినాయుడు

పల్లవి : పాడుదమా స్వేచ్ఛాగీతం
ఎగరేయుదమా జాతిపతాకం
దిగంతాల నినదించి విశ్వ విఖ్యాతి నొందగా
జాతి గౌరవం ॥పాడుదమా॥

చరణం : జలియన్ వాలాభాగ్ దూరంతపు
నెత్తుటి దారలు గొత్తుకొని ॥2॥
ఉరికొయ్యల చెరసాలల గోడలు
దారుణాలు తలకెత్తుకొని ॥2॥ జలియన్॥
పొగిడిన కాలం .....ఆ...ఆ
పోరాడిన కాలం....ఓ...ఓ
మరిమరి ఒక పరి తులచుకొని
మృత వీరుల నెదనిడి కొలచుకొని ॥పాడుదమా॥

చరణం : వందేమాతర మని నినదించిన
వీరుల శౌర్యం నలదుకొని 2॥
స్వాతంత్ర్యం నా జన్మ హక్కని
గర్జించిన గళమందుకొని ॥2॥ వందే॥
పోరాట బలం ......ఆ...ఆ
స్వాతంత్ర్య ఫలం....ఓ...ఓ
కలకాలం కాపాడు కొని
కడు గర్వంగా కొనియాడుకొని ॥పాడుదమా॥

చరణం : మన్నెం గుండెల మంటై రగిలిన
విప్లవ జ్యోతి స్ఫూర్తియని ॥2॥
గుండు కెదురుగా గుండెను నిలిపిన
తెలుగు సిరగముల తెగువగని ॥2॥
చీకటి గుండెలా....ఆ...ఆ
బాకై మెరిసినా....ఓ...ఓ
గరిమెళ్ళను గురుతుంచుకొని
మన తెలుగు తేజమును నింపుకొని ॥పాడుదమా॥

# గురు దక్షణ...

*రచన : శ్రీ యన్. ఈశ్వర్*

సాకీ: ఆ... ఆ... ఆ... ఆ... ఆ... ఆ...

వల్లవి: ఏమిచ్చి తీర్థుమయ్యా గురుదక్షణ
ఏమిస్తే తీరునయ్యా ॥2॥
అక్షరం అక్షరం సలక్షణంబు అంటూ
లక్షణంగా మమ్ము తీర్చిదిద్దేడి మీకు
॥ఏమిచ్చి॥

చరణం : మీ నోట మాటలు – ఆ తేనే మూటలు
అవి మా భవితకు – బంగారు బాటలు ॥2॥
దేవుడే దిగివచ్చి వరము ఒక్కటిఇస్తే ॥2॥
ఎన్ని జన్మలకైన మీ శిష్యులమవుతాము ॥ఏమిచ్చి॥

చరణం : కులము భేదము లేదు – కుటిలత్వమున లేదు
భావభేదము లేదు – స్వార్థ భావము లేదు ॥2॥
చెలిమితోడ మాకు సేవలందించెడి ॥2॥
గురువులందరికి – మా శిరసాంచి వందనం ॥ఏమిచ్చి॥

చరణం : మాట జెప్పితె నీతి – పదము విప్పితె ఖ్యాతి
మంచి మార్గము నెంచి – మంచినెంతో పంచి ॥2॥
మహిలో మీ ఖ్యాతి – మరువరానిదీ ॥2॥
మనసులో నింపెదము – మరుజన్మకైనా ॥ఏమిచ్చి॥

చరణం : మీరు నేర్పెడి విద్య – మేము నేర్చెడి విద్య
మనదేశమెలిగేలా – మహి అంత చాటెదం ॥2॥
మన భారతావనికి – జేజేలు పలికెదం ॥2॥
భారతీయులమంటూ – జై కొట్టి చాటెదం
॥ఏమిచ్చి॥

ఈ చిన్ని గేయమయ్యా గురువులకు అంకింతము యిద్వమయ్య

గమనిక : గురు వూజ్యులు డా॥ యన్.బి. నుదర్శని ఆచార్య సేవకు అంకితమైన ఈ భక్తునిహృదయన్పందన.



# లీడ్ ఇండియా 2020...

*రచన : ప్రొ॥ యన్.బి. సుదర్శన్ ఆచార్య*

పల్లవి: లీడ్ ఇండియా 2020.... లీడ్ ఇండియా 2020....
స్వర్ణభారతీ బాటరా యువతరానికే స్ఫూర్తిరా 2
కలాం కలలు నిజము చేయగా 2
కదలి ముందుకై సాగరా... సాగరా... ॥స్వర్ణ॥
లీడ్ ఇండియా 2020....(2)

చరణం: చేయి చేయి కలుపరా కదలి ముందు సాగరా
దేశమాత సేవలోనె దేశభక్తి చాటరా 2
భారతజాతి చరితనే విశ్వచరిత చేయరా
కలాం కలలు నిజము చేయ కదలి ముందుకేగరా 2 ॥స్వర్ణ॥
లీడ్ ఇండియా 2020....(2)

చరణం: భరతజాతి గర్వపుత్ర భయమునింక వీడరా
వ్యక్తి ప్రగతి దేశప్రగతి వ్యక్తి యే ఒక శక్తిరా 2
సంకల్పమె చాలురా అసాధ్యమె లేదురా
కలాం కలలు నిజము చేయ కదలి ముందుకేగరా 2 ॥స్వర్ణ॥
లీడ్ ఇండియా 2020....(2)

చరణం: యువతచేతిలోనె దేశప్రగతి ఉందిరా 2
యువత తలుచుకుంటె చేయలేనిదేమీ లేదురా
గతమునంత మరువరా గగనమె నీ హద్దురా...
కలాం కలలు నిజము చేయకదలి ముందుకేగరా 2 ॥స్వర్ణ॥
లీడ్ ఇండియా 2020.... (2)

చరణం: అలనాటి ఉద్యమం క్విట్ ఇండియా పోరాటం
నేటి యువత ప్రగతియే లీడ్ ఇండియా ఉద్యమం 2
అగ్రగ్రామి భారతీ కలాం కలల వారధీ
కలాం కలలు నిజము చేయ కదలి ముందుకేగరా 2 ॥స్వర్ణ॥
లీడ్ ఇండియా 2020.... (2)

## మిత్రులారా తెలుసుకోండి...

*రచన : ప్రొ॥ యన్.బి. సుదర్శన్ ఆచార్య*

పల్లవి : మిత్రులారా తెలుసుకోండి ఉపాధ్యాయ వృత్తి మనది
వృత్తులన్నింటిలోనే ఆదర్శమైనది. ॥2॥
వ్యక్తి నిర్మాణమే దేశ నిర్మాణము
ఆప్ బఢో దేశ్‌కో బఢావో నినాదంతో
లీడ్ ఇండియా లీడ్ ఇండియా లీడ్ ఇండియా 2020
యువ జాతీయోద్యమాన్ని నడిపిస్తాం, నినదిస్తాం.
॥మిత్రులారా॥

చరణం : విజ్ఞానపు విత్తనాల్ని నాటి
శాస్త్రీయపు జిజ్ఞాసను పెంచుదాం
ప్రతి విషయాన్ని పరిశీలించి ॥2॥
ప్రశ్నించే ఆత్మవిశ్వాసమే పెంచుదాం ॥2॥
॥మిత్రులారా॥

చరణం : సద్గుణాల సంపదనే పెంచి
దేశభక్తి ఎదఎదలో నింపుదాం
సదాచారమే సదాశయంగా ॥2॥
ఆచార్యదేవోభవ అనిపిస్తాం ॥2॥
॥మిత్రులారా॥

చరణం : కులమత భేదాలనే మరిచి
సమతా మమతలనే పెంచుదాం
మనమందరమూ.. భారతీయులేనని
జాతిని ఒకటిగ చేసే శక్తిగా మారుతాం ॥2॥



## యువతరమా మేలుకో...

*రచన :జె. నరేష్*

**పల్లవి:** యువతరమా మేలుకో...
నవతరమా యేలుకో...
నీశక్తిని తెలుసుకొని
నవశక్తిగా సాగిపో... **॥యువతరమా॥**

**చరణం:** కులం అంటే కుళ్ళని మతం అంటే మత్తని
వసుధైక కుటుంబాన ఒకే తల్లి బిడ్డలమని
భారతీయ యువత నీవు కులంమతం వదలరా....ఓ...ఓ...
మొదట నేను భారతీయుడని నీవు చాటరా...
**॥యువతరమా॥**

**చరణం:** దిశాదశ లేని నీవు దిశ అంటే తెలుసుకో...
ధనాధన ధోనిలా దశనే మార్చేసుకో...
భవిష్యత్తు భారత్ కే ఆదర్శమవ్వరా... ఓ...ఓ.
నరేంద్రుడిల ధైర్యంతో ధీరత్వం చాటరా...
**॥యువతరమా॥**

**చరణం:** బ్రొటనవ్రేలు చూడరా... ఆదర్శం మనకురా...
సేవ చేస్తు ఆచరణే ప్రచారమని చాటరా...
సేవకుడే నాయకుడనే సత్యాన్ని నిలపరా... ఓ...ఓ.
విశ్వమాత భారతమ్మ ఋణం తీర్చ కదలరా....
**॥యువతరమా॥**

## నవమాసాలు మోసిన తల్లి....

*సేకరణ : లీడ్ ఇండియా*

**పల్లవి :** నవమాసాలు మోసిన తల్లి
ప్రేమకే నే దూరమా
బువ్వ పెట్టి నను బుజ్జగించిన
తల్లి లాలనకు దూరమా.....
నాతల్లి లాలనకు దూరమా.....

**॥నవమాసాలు॥**

**చరణం :** పొద్దువాలుతోంది నాకు అమ్మలాలనేదీ
ఈ వెన్నెల రాతిరిలో ఆ గోరుముద్దలేవీ
ఓతల్లి నీ జోల పాటలేక కంటికి కునుకే రాదమ్మా
ఓ తల్లి నీ చేతి ముద్దలేక కడుపుకి ఆకలి బాధమ్మా

**॥నవమాసాలు॥**

**చరణం :** నాన్న ఉన్న గాని నాకు జోల పాడగలడా
కన్న తండ్రి అయిన యదతో పాలు ఇవ్వగలడా
ఓతల్లి నీ జోల పాటలేక కంటికి కునుకే రాదమ్మా
ఓ తల్లి నీ చేతి ముద్దలేక కడుపుకి ఆకలి భాదమ్మా

**॥ నవమాసాలు॥**

**చరణం :** ఈ లేత గుండేలోన తీరని భాదను నింపావు
నా చిన్నారి కన్నుల్లో కన్నీళ్లను నింపావు
తిరిగిరాని తీరాలకెళ్ళి నన్నొంటరి చేశావు
బ్రతుకులో భాదను నింపావు

**॥ఓతల్లి॥ నవమాసాలు॥**



## కదిలిందోయ్ కదిలింది...

*రచన : తోటపల్లి భాస్కర్*

**పల్లవి :** కదిలిందోయ్ కదిలింది
రెండవ జాతీయోద్యమం
ఇది లీడ్ ఇండియా ఉద్యమం ॥2॥
॥కదిలి॥

**చరణం:** భారతీయతే మా కులమంటూ
అభివృద్ధే మా మతమంటూ ॥2॥
దేశభక్తిని నరనరాలలో
నింపేటందుకు చేసే యజ్ఞం ॥3॥ ॥కదిలి॥

**చరణం:** యువత చేతిలోనే దేశ భవిత
వున్నదని నినదిస్తూ ॥2॥
యువతరాన్ని జాగృతి చేసి
నాయకులుగ నడిపించే యజ్ఞం ॥2॥ ॥3॥ ॥కదిలి॥

**చరణం :** నిరక్షరాస్యత నిరుద్యోగము
అవినీతి వంటి జాతి సమస్యలు ॥2॥
వ్యక్తి సమస్యలే మూలమంటూ
శక్తి యుక్తులను పెంచే యజ్ఞం ॥3॥ ॥కదిలి॥

**చరణం :** వ్యక్తి అభివృద్ధే దేశాభివృద్ధని
యువశక్తే దేశ శక్తియని ॥2॥
అగ్రగామిగా భారతమాతను
విశ్వనేతగా నిలిపే యజ్ఞం ॥3॥ ॥కదిలి॥

## స్వర్ణభారతి పిలుస్తున్నది...

*రచన : స్వర్ణ భారతి మీనేష్*

**పల్లవి :** స్వర్ణభారతి పిలుస్తున్నది చిట్టి తమ్ముడా
మన ధర్మభారతి పిలుస్తున్నది చిట్టి చెల్లెలా ॥2॥

చరణం : అశోకుడేలిన రాజ్యం మనది
గాంధీ నడిపిన మార్గం మనది ॥2॥
ఐక్యమత్యమే అండగా నిలిచిన ॥2॥
అఖండ భారత దేశం మనది ॥స్వర్ణభారతీ॥

చరణం : కులమతాలనే పక్కన పెట్టి
భారతీయతే మా మతమంటూ ॥2॥
జాతినంతటిని ఏకం చేసే... ॥2॥
రెండవ జాతీయోద్యమం మనది ॥స్వర్ణభారతీ॥

చరణం : నిరాశ నిస్పృహ వలయం నుండి
దాటరముందు జ్ఞానం పొంది ॥2॥
సర్వశక్తులు నీలో కలవు... ॥2॥
సంశయించక ముందుకు నడువు ॥స్వర్ణభారతీ॥

చరణం : పట్టునేతకే పుట్టిన ఇల్లు
కొండపల్లిలో బొమ్మలకొలువు ॥2॥
ఆరు గజాల పట్టుచీరనే... ॥2॥
అగ్గిపెట్టెలో దాచిన ఘనత ॥స్వర్ణభారతీ॥

చరణం : యువత శక్తితో భారతదేశం
విశ్వనేతగా నిలుపుట కోసం ॥2॥
నడపమందిరా జాతీయోద్యమం... ॥2॥
కలాం గారి కల నిజం చేయగా ॥స్వర్ణభారతీ॥



## అమ్మనే నీ దైవంగా...

*రచన : తోటపల్లి భాస్కర్*

**పల్లవి :** అమ్మనే నీ దైవంగా కొలిచిన నాడే మనిషివి
అమ్మనే నీ సర్వంగా తలచిననాడే ఋషివి
మాతృమూర్తిని మరువని నాడే మనసున్న మనిషివి
మాతృప్రేమను పొందిననాడే సిరితరగని రాజువి
తల్లి హృదయం మమతల నిలయం
పిల్లలకది అమృతభాండం ॥2॥ ॥అమ్మనే॥

**చరణం** నవమాసాలు మోసి పురిటినొప్పులు భరియించి
బోసి నవ్వులు చిందించేటి పసిగుడ్డును ముద్దాడి
మురిపాలను ఉగ్గుపాలతో రంగరించి తాగించి
సాకుతుంది కన్నతల్లి కల్పవల్లై పిల్లలను
ఎదిగినా తనయులు ఎదపై తన్నినా
ప్రేమన్నదే అమ్మయినది జన్మజన్మలనుబంధమై
పేగు తెంచిన ప్రేమఫలం జీవులకది మహావరం ॥2॥ ॥అమ్మనే॥

**చరణం** తాగి తాగి గుండె కుళ్లిన గుండెజబ్బు మగనితో
తాళి బొట్టుకు నోచుకోక అవిటిదైన బిడ్డతో
ఆస్తిపాస్తులు తరగిపోయి పస్తులుండే బ్రతుకైనా
కొడుకుల్ని చదివించాలని కూలి చేసేను ఆ తల్లి
పసుపు కుంకుమా కాలం మింగినా
ఓదార్పుతో విధిరాతనే మార్చెసెను ఆ తల్లి
గుండెలో నీ బాధెంతున్న కళ్లలో కనిపించదు ఎపుడు
ఎక్కడెతికిన దొరకని ప్రేమ అమ్మ ఒడిలోనే దొరుకును ॥అమ్మనే॥

## కనిపించే దైవం అమ్మా...

*రచన :స్వర్ణ భారతి మీనేష్*

**పల్లవి :** కనిపించే దైవం అమ్మా కనిపెంచిన సర్వం అమ్మా
అమ్మనీడలో ఆఖరి క్షణము
మరువలేని జన్మా నాది మరువలేని జన్మా....
అమ్మే నా ప్రాణం ఓహో అమ్మే నా సర్వం
అమ్మలేని నా జీవిత పయనం దారిలేని గమ్యం
నాది దారిలేని గమ్యం

**చరణం:** జన్మ నాకు ఇచ్చావే స్వర్గానికి నువు చేరావే
కన్నతల్లి నీ రూపం మరువలేను ఎన్నటికి
మరచి బ్రతుకలేనమ్మా ఒక్కసారి రావమ్మా
నువ్వే నా ప్రాణం అమ్మా నువ్వే నా సర్వం
నీవు లేని నా జీవిత పయనం దారిలేని గమ్యం
నాది దారిలేని గమ్యం.......................

**చరణం:** ఎందుకే ఈ జన్మిచ్చీ ఒంటరీగా నను వదిలి
కాల మహిమ అనుకున్నా కానరావా ఎన్నటికి
ఒక్కసారి రావమ్మా ఒడిలో నేను నిదరొవుతా
నువ్వే నా ప్రాణం అమ్మా ! నువ్వే నా సర్వం !
నీవు లేని నా జీవిత పయనం దారిలేని గమ్యం
అమ్మా దారిలేని గమ్యం నాది దారిలేని గమ్యం



## నా దేశం నా దేశం...

*రచన : తోటపల్లి భాస్కర్*

పల్లవి : నాదేశం నాదేశం
విశ్వగురువు నాదేశం విశ్వనేత నాదేశం
సకల శాస్త్ర సంపదలా నిధిరా నా భారతదేశం ॥ 2 ॥
రకరకాల సంస్కృతులా నిలయం ఈ పుణ్య ప్రదేశం॥ నాదేశం ॥

చరణం : జ్ఞానజ్యోతులు వెలిగిన దేశం
వేద శాస్త్రములు వెలసిన దేశం
ఆయుర్వేదం పుట్టినదేశం
శస్త్రచికిత్స నేర్పిన దేశం ॥ 2 ॥
క్యాలెండర్ జీరో థియరీ లోకానికి పంచిన దేశం ॥ నాదేశం ॥

చరణం : గణిత శాస్త్రము వెలసిన దేశం
ఖగోళ శాస్త్రము వెలిగిన దేశం
విద్యాలయాలు కలిగిన దేశం
జ్యోతిష్యము పుట్టిన దేశం ॥ 2 ॥
నాట్యాన్ని, సంగీతాన్ని, శిల్పకళను నేర్పిన దేశం ॥ నాదేశం ॥

చరణం : గౌతమ బుద్ధుడు పుట్టిన దేశం
గాంధీ మహాత్ముడు వెలిగిన దేశం
వివేకానందుడు వెలసిన దేశం
అబ్దుల్ కలాం నడిచిన దేశం ॥ 2 ॥
సహనాన్ని శాంతాన్ని జన్మహక్కులుగ పొందిన దేశం ॥ నాదేశం ॥

# వేదాలకు నిలయంగా...

*రచన : తోటపల్లి భాస్కర్*

**పల్లవి :** వేదాలకు నిలయంగా ఈ ఆమని
దేశ దేశాలలో గొప్పదిరా భారతావనీ ॥2॥
రక రకాల సంస్కృతులకు ఇది ఓ నిలయం ॥2॥
సకల భావ సంగమాల నిధి ఈ భరతం ॥వేదాలకు॥

చరణం : హిందువులు ముస్లిములు మరి క్రైస్తవులు
హరిజనులు గిరిజనులు అగ్రకులజులు ॥2॥
అందరు ఒక కుటుంబమై మసెలెడి తీరు ॥2॥
సమైక్యతకు ఈ దేశం పెట్టిన పేరు ॥వేదాలకు॥

చరణం : నేను నా దేశమనే చక్కని భావం
ప్రతి మనిషి మనసులో కదలాలి నిత్యం ॥2॥
భాషేది అయినా ఒకటే అందరము ॥2॥
ఐకమత్య మొకటే మనకున్న ఆయుధం ॥వేదాలకు॥

చరణం : తర తరాల భరత మాత శృంఖలాలు
తొలగించగ నేలరాలే ఎందరెందరో ॥2॥
అహింసయే ఆయుధమని తెలిపే నోయి ॥2॥
భరత మాత కిరీటాన గాంధీ కలికితురాయి ॥వేదాలకు॥



# ఓ వెలిగే వెన్నెలమ్మా...

*సేకరణ : లీడ్ ఇండియా*

పల్లవి : ఓ వెలిగే వెన్నెలమ్మా చల్లాని జాబిలిమ్మా
తెల్లాని మల్లెరెమ్మా విరబూసిన జాజికొమ్మా
నా కొడుకు యాడన్నా కనిపించిండా ఆ.ఆ.ఆ...
నేననుకొని నీ వొడిలో నిదరోయిండా ॥2॥

చరణం : పొద్దు పొడవక ముందే లేచి
పొట్టచేత పట్టుకోని
కరకరమనే ఎండల్లోనా
కల్లాలెంబాడి బోయి
కడుపునాయా గట్టి కొడుకో ఓ.ఓ.ఓ...
దక్కించుకుంటిని గదరా కొడుకా ఆ.ఆ.ఆ...
దక్కించుకుంటిని గదరా కొడుకా
– ఓ వెలిగే వెన్నెలమ్మా

చరణం : ఎక్కడ ఉన్నవో కొడుకా యాడ తిన్నావో కొడుకా
ఏ తల్లి చేరదీసే ఏ తండ్రి సేదదీర్చే
ఏ పూటకాపూట కొడుకో ఓఓఓ....
కడుపాకలి ఎవరికి ఎరుకర కొడుకా ఆఆఆ....
కడుపాకలి ఎవరికి ఎరుకర కొడుకా
– ఓ వెలిగే వెన్నెలమ్మా

# సాధన చేయుమురా...

*రచన : ఓంకార్*

**పల్లవి :** సాధన చేయుమురా తమ్ముడ సాధన చేయుమురా !
సాధన చేస్తే సాధించనిదంటూ ఉండదురా !

చరణం : అబద్ధమాడే గాంధీ గారు
అమ్మమాట జవదాటనివాడు
చేసిన ప్రమాణ సాధనతోని సత్యవంతుడే అయ్యాడు.
॥సాధన॥

చరణం : కోతుల చూసి ఉరికినవాడు
భయపీడితుడా వివేకనందుడు
తనలో ధైర్యం గుర్తించాడు ప్రపంచ ప్రఖ్యాతనే పొందాడు
॥సాధన॥

చరణం : చదువు సంధ్యలే తెలియనివాడు
లోకం పోకడ యెరుగనివాడు
సాధనతోటి జ్ఞానం పొంది యోగి వేమనే అయ్యాడు
॥సాధన॥

చరణం : చిన్ననాటి నీ మిత్రుల చూడు
చిందర వందర తిరుగుడు చూడు
ఎంత తిరిగిన ఎదిగిన పిదప చదివిన వాడే సుఖపడతాడు
॥సాధన॥



# అదిగదిగో లీడ్ ఇండియా ...

*రచన : తోటపల్లి భాస్కర్*

**పల్లవి :** అదిగదిగో... లీడ్ ఇండియా...
నీవు నేను కదలాలయా....
దేశ మార్పు కోరాలయా...

**అ.పల్లవి :** పల్లె పల్లెన యువత భవితను
తీర్చి దిద్దగా సంకల్పించి......
సాటి లేని ఈ శిక్షణ ద్వారా....
ప్రగతి పదానికి నాంది పలుకగా... ॥అది॥

**చరణం :** అరవై యేళ్ల స్వతంత్ర దేశం
అభివృద్ధి కొరకు నినదిస్తూ...
బాలలు యువతను తీర్చిదిద్దగ
ప్రణాళికలతో పరుగులు తీస్తూ... ॥అరవై॥
స్వర్ణ భారతీ విజయ కేతనం
ఎగరాలన్నది లీడ్ ఇండియా। ఆ..ఆ ఓ ఓ...
॥అది॥

**చరణం:** ధనవంతుడు అతి ధనవంతుడై
పేదవాడు నీరు పేదౌతుంటే।
పదికి ముగ్గురు ఆకలితోటి
అలమటించి కనుమూస్తుండగ ॥ధన॥
పేదరికాన్ని పారద్రోలగా
ఉదయించెను మన లీడ్ ఇండియా! ఆ..ఆ ఓ ఓ...
॥అది॥

**చరణం :** యువతే దేశ వెన్నుముకంటూ.....
భవితకు వీరే ప్రాణమంటూ
అబ్దుల్ కలాం అడుగు జాడలో...
అగ్రగామి భారత నిర్మాణం ॥యువ॥
ముందు తరాలకు పునాది వేయగ
పూర్వ వైభవం మళ్ళి రాదా ! ఆ ఆ ఓ ఓ... ॥అది॥

## పట్టిన పట్టు విడువకురా...

*రచన : తోటపల్లి భాస్కర్*

పల్లవి : పట్టిన పట్టు విడువకురా
పుట్టిన నేలను మరువకురా
మొక్క ఎదిగి మానైన రీతిన
దిక్కుల నాక్రమించరా... నలుదిక్కుల నాక్రమించరా ॥పట్టిన॥

చరణం : ప్రశ్నించి పరిశీలించి పరిశోధన గావించి
పరిపరి విధములుగా నీవు ప్రతిభ నెంతో సాధించి ॥2॥
నీలో వున్న అపారమైన శక్తిని గుర్తించాలి.
నీతో వున్న ఎందరికో ఓ మార్గం చూపించాలి. ॥2॥
॥పట్టిన॥

చరణం : నైపుణ్యత నాణ్యతలో నీదైన శైలిని చూపి
మాతృదేశ ఖ్యాతిని పెంచే ప్రయోగాలు ఎన్నో చేసి ॥2॥
నీ ఉనికి పదికాలాలు పదిలంగా వుండాలి
నీ నామం నలుగురినోట మారు మ్రోగుతుండాలి ॥2॥
॥పట్టిన॥

చరణం : సాధనను గమ్యాన్నీ కలనైన మరువకురా
సాధించి తీరే వరకు దీక్షను విరమించకురా ॥2॥
కొండలనైన పిండి చేయగల సత్తా నీకే వుంది
ఆ దేవుడండతో నీలోవున్న శక్తే వికసిస్తుంది ॥2॥
॥పట్టిన॥



## చెడు నడతలు నడవకు...

*రచన : తోటపల్లి భాస్కర్*

**పల్లవి :** చెడు నడతలు నడవకు
చెడు స్నేహం చేయకు
“ మిడిమేలపు వయసులో
పెడదారులు పట్టకు ” ॥2॥

చరణం: ఆ దేవుడు నీ కిచ్చిన జీవితము
అందమైన తెల్లని ఓ కాగితము
చిరుగులు పడకుండ దాన్ని చూసుకోవాలి
మనుగడపై మంచి పాట వ్రాసుకోవాలి ॥2॥
॥చెడు॥

చరణం: బ్రతుకును ఒక ప్రమిదగా భావించాలి
నీతి అనే నూనె పోసి వెలిగించాలి
ఆ దీపం వెలుతురే నీకు దారి చూపాలి
ఆ బాటలొ నీ పయనం నిండుగా సాగాలి ॥2॥
॥చెడు॥

చరణం: స్త్రీ పురుషుల కిరువురికి గుణమే ముఖ్యం
నరజాతిలో అందరికి నడవడి ముఖ్యం
ఏ పంటకు అయిన గాని ఎరువు చాలా ముఖ్యం
ఆ రీతిగ ప్రతి మనిషికి పరువు చాలా ముఖ్యం ॥2॥
॥చెడు॥

## మనసే నేస్తం కావాలి...

*రచన : ఇ. గంగరాజు*

**పల్లవి :** మనసే నేస్తం కావాలి
మనిషికి తోడై ఉండాలి ॥2॥
ఉప్పెన లాంటి ఆలోచనలకు
మనసే మార్గం కావాలి ॥ మనసే ॥

చరణం : ఆలోచనలకు అంతం లేదు
ఆకర్షణలకు నిచ్చెన లేదు ॥2॥
మనిషిలో మార్పు రావాలంటే
మనసులో మార్పు రావాలి ॥ మనసే ॥

చరణం : మంచి మనిషిగా మారాలంటే
మనసే మనిషికి ఆధారం ॥2॥
మామూలు మనిషి మహామనిషిగా ఎదగాలంటే
మాయలు చేసే మనసు మర్మమే గమనించాలి

చరణం : సాధన చేస్తే మనసు మనిషికి లోబడుతుంది
సాధించే గమ్యపు మార్గం కనిపిస్తుంది ॥2॥
మానసికంగా ఎదిగిననాడే
విశ్వవిజేతగా నిలబడతావు
॥ మనసే ॥



## విద్యార్థులే మీరు తమ్ముడా...

*రచన : డా॥ గీతా చల్లా*

పల్లవి విద్యార్థులే మీరు తమ్ముడా!
విశ్వనాయకులౌతారు తమ్ముడా!
భయం వదిలి నీవు తమ్ముడా!
బయలు దేరవోయి తమ్ముడా! ॥2॥
అను: మేమెట్లా పోయేది అన్నయ్యా
మాకేమి తెలియదు అన్నయ్య ॥2॥

చరణం : "వినురా వినురా ఓ తమ్ముడా
వివరించి చెబుతాను తమ్ముడా" ॥2॥
"సేవకుడైతే నీవు తమ్ముడా
నీవు నాయకుడతావు తమ్ముడా" ॥2॥
॥మేమెట్లా॥

చరణం :"కలసి మెలసి ఉండు తమ్ముడా
కష్టాలు కడతేర్చు తమ్ముడా" ॥2॥
"ఏమిటి ఎందుకని తెలుసుకో
పరిశోధనా జరుపు తమ్ముడా" ॥2॥
॥మేమెట్లా॥

చరణం : "చక్కగ మాట్లాడు తమ్ముడా
చదువులో ముందుండు తమ్ముడా" ॥2॥
"వినడం వ్రాయడం తమ్ముడా
చదవటం నేర్చుకో తమ్ముడా" ॥2॥
॥మేమెట్లా॥

చరణం : "సమగ్ర అవగాహన చేసుకో
సర్వం నేర్చుకో తమ్ముడా" ॥2॥
"గొప్ప లక్ష్యాన్ని ఎంచుకో తమ్ముడా
ఆ లక్ష్యాన్ని సాధించు తమ్ముడా" ॥2॥
వింటాము విటాము అన్నయ్య
మీరు చెప్పినట్టింటాము అన్నయ్య
"నాయకులౌతాము అన్నయ్య
విశ్వనాయకులమౌతాము అన్నయ్య" ॥2॥ ॥విద్యార్థులే॥

## ఆరోగ్యం గుండాలంటే వెన్నెలా...

*రచన : తోటపల్లి భాస్కర్*

| | | |
|---|---|---|
| పల్లవి : | ఆరోగ్యం గుండాలంటే వెన్నెలా | |
| | ఆచరించే నియమాలున్నాయి వెన్నెలా | ॥ఆరోగ్యం॥ |
| చరణం : | నిదురలేవగానే ముందు | వెన్నెలో వెన్నెలా |
| | లీటర్‌పైగా నీరూ... | వెన్నెలో వెన్నెలా |
| | త్రాగినాక హాయిగా | వెన్నెలో వెన్నెలా |
| | మలమూత్ర విసర్జనకు | వెన్నెలో వెన్నెలా |
| | సిద్ధంగా వుంటేను | వెన్నెలో వెన్నెలా |
| | అప్పుడర్థమౌతుంది వెన్నెలా...... | |
| | నీకు నీరు ఎంత ముఖ్యమో వెన్నెలా..వెన్నెల | ॥ఆరోగ్య॥ |
| చరణం : | దీర్ఘమైన శ్వాసను | వెన్నెలా వెన్నెలా |
| | సాధన చేస్తుంటేను | వెన్నెలో వెన్నెలా |
| | దీర్ఘకాల జీవితం | వెన్నెలో వెన్నెలా |
| | వరముగ నీ కొసగేను | వెన్నెలో వెన్నెలా |
| | వ్యాయామం చేస్తేను | వెన్నెలో వెన్నెలా |
| | శరీరం దృఢమౌను | వెన్నెలో వెన్నెలా |
| | ప్రాణాయామం చేస్తేను | వెన్నెలో వెన్నెలా |
| | నిజమైన బుద్ధి కలిగి వెన్నెలా | వెన్నెలా వెన్నెలా |
| | నీకు అసలైన గమ్యమది వెన్నెలా వెన్నెల | ॥ఆరోగ్య॥ |
| చరణం : | పండ్లు కూరగాయలు వెన్నెలా వెన్నెలా | |
| | ఆకుకూరలు దుంపలు | వెన్నెలో వెన్నెలా |
| | పీచుపదార్థాలు | వెన్నెలో వెన్నెలా |
| | సమతుల్య ఆహారం | వెన్నెలో వెన్నెలా |
| | సహజసిద్ధమైనవైతే | వెన్నెలో వెన్నెలా |
| | సౌఖ్యంగా వుంచుతాయి | వెన్నెలో వెన్నెలా |
| | నిజమైన బుద్ధి కలిగి వెన్నెలా... | |
| | నీకు అసలైన గమ్యమెరుగు వెన్నెలా..వెన్నెలా... | ॥ఆరోగ్యం॥ |



## సత్యం తెలుసుకో...

*రచన : తోటపల్లి భాస్కర్*

| | | |
|---|---|---|
| **పల్లవి :** | సత్యం తెలుసుకో | |
| | దైవత్వం చేరుకో | |
| | ధైర్యంగా శాంతంగా ప్రేమగా మసులుకో | |
| | సహనంగా సౌమ్యంగా సాంగత్యం చేరుకో | ॥సత్యం॥ |
| చరణం : | మానవ విలువలు శాశ్వతమైనవి | |
| | మానవ జన్మా ఉన్నతమైనది | |
| | మనసులో దాగిన శక్తులను | ॥2॥ |
| | వెలికి తీయుటే మానవ ధర్మం | ॥2॥ |
| | మనుషులు ఋషు (లై) మహర్షులై | |
| | నిలిచి పోవుటకు ఇది మార్గం | ॥సత్యం॥ |
| చరణం : | ఇవ్వడమే మనలోవున్నా దైవత్వం | |
| | పొందడమే వుంటే అదియే రాక్షసత్వము | ॥2॥ |
| | ఏది ఇవ్వగలవో నీవు అదే పొందగలవూ... | ॥2॥ |
| | ఏది విత్తగలవో అచ్చుట అదే మొలకెత్తును | ॥సత్యం॥ |
| చరణం : | కనపడుచున్నది ఒకటి | |
| | కనబడనిది ఇంకొకటి ॥2॥ | |
| | శాశ్వతమైనది ఏదో.. అ శాశ్వతమైనది ఏదో.. ॥2॥ | |
| | నిలచి పోయేది ఏదో.. మాయమయ్యేది ఏదో..॥సత్యం॥ | |